
సాక్షి
పశ్చిమగోదావరి
ఆదివారం । 17 । మార్చి । 2024



టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 8లో ▸



రీసర్వేలో ముందంజ
వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష పథకంలో చేపట్టిన భూముల రీసర్వేలో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ముందంజలో ఉంది. 8లో ▸



న్యూస్‌రీల్

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

భీమవరం (ప్రకాశంచౌక్): ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతిని నిర్వహించారు. ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిగా ముందుకు సాగాలని సూచించారు. డీఆర్వో జె.ఉదయ భాస్కరరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్ పీడీ కానాల సంగీత్ మాధుర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, డీఈఓ ఆర్.వెంకట రమణ, డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి స్ఫూర్తి ప్రదాత

ఏలూరు (మెట్రో): అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శనీయులని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు రాగాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని శనివారం ఏలూరు కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జేసీ బి.లావణ్యవేణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అన్నారు. జేసీ లావణ్య వేణి మాట్లాడుతు స్వాతంత్ర్య ఉద్యమంలో పొట్టి శ్రీరాములు గాంధీ మార్గంలో నడిచి పలు ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో డీఆర్వో డి.పుష్పమణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, డీఎంహెచ్‌ఓ ఎస్.శర్మిష్ట, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం.పుష్పలత, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆర్.నాగరాణి, డ్వామా పి.రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి తెలిపారు. శనివారం విజయవాడ సీఎస్ కార్యాలయం నుంచి సార్వత్రిక ఎన్నికలు, గ్రూప్-1 పరీక్షలు, జనన మరణ నమోదు చట్టం తదితర అంశాలపై సీఎస్ జవహర్‌రెడ్డి కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జేసీ బి.లావణ్య వేణి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో గ్రూపు-1 పరీక్షల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఏర్పాట్లను వివరించారు.

నరసాపురం పార్లమెంట్ స్థానం



గూడూరి ఉమాబాల

పుట్టినతేదీ	: 17-01-1968
విద్యార్హత	: బీఎస్సీ, బీఎల్
కులం	: బీసీ (శెట్టిబలిజ)
భర్త	: జగదీష్‌కుమార్
సంతానం	: మనోజ్ కుమార్, ధీరజ్ కుమార్

తాడేపల్లిగూడెం అసెంబ్లీ



కొట్టు సత్యనారాయణ

పుట్టినతేదీ	: 19-10-1955
విద్యార్హత	: ఇంటర్
కులం	: కాపు
భార్య	: సౌదామిని కుమారి
సంతానం	: బాలరాజేష్, విశాల్, కంచన్

తణుకు అసెంబ్లీ



కారుమూరి వెంకట నాగేశ్వరరావు

పుట్టినతేది	: 02-10-1964
స్వస్థలం	: అత్తిలి
కులం	: బీసీ (యాదవ)
భార్య	: లక్ష్మీకిరణ్
సంతానం	: సునీల్‌కుమార్, దీపిక

ఆచంట అసెంబ్లీ



చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పుట్టినతేదీ	: 19-09-1953
విద్యార్హత	: 9వ తరగతి
కులం	: క్షత్రియ
భార్య	: వైజయంతి
సంతానం	: నరసింహరాజు, సుధ

నరసాపురం అసెంబ్లీ



ముదునూరి నాగ రాజ వర ప్రసాదరాజు

పుట్టినతేదీ	: 29-05-1974
విద్యార్హత	: ఇంటర్మీడియెట్
కులం	: క్షత్రియ
భార్య	: శారదావాణి
సంతానం	: లక్ష్మి సింధూజ, శ్రీకృష్ణంరాజు

భీమవరం అసెంబ్లీ



గ్రంధి శ్రీనివాస్

పుట్టినతేదీ	: 14-10-1963
విద్యార్హత	: ఇంటర్
కులం	: కాపు
భార్య	: సత్యరాణి
సంతానం	: వెంకట సునీల్, సత్య రవితేజ, సాగర్

ఉండి అసెంబ్లీ



పెన్మెత్స వెంకట లక్ష్మీ నర్సింహరాజు

పుట్టినతేదీ	: 27-01-1959
విద్యార్హత	: బీఏ
కులం	: క్షత్రియ
భార్య	: నిర్మల
సంతానం	: ఎస్.రాజ్యలక్ష్మి

పాలకొల్లు అసెంబ్లీ



గుడాల శ్రీహరి గోపాలరావు

పుట్టిన తేదీ	: 30-12-1974
విద్యార్హత	: బీకాం
కులం	: బీసీ (శెట్టిబలిజ)
భార్య	: మంగతాయారు
సంతానం	: కోమలి శ్రీవిజయ దుర్గ, సాయి బాలాజీ

బరిలోకి గెలుపు గుర్రాలు

విజయోస్తు
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల జాబితా ప్రకటన
- సామాజిక సమీకరణలకు పెద్దపీట
- రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ బీసీలకు అవకాశం
- ఐదుగురు కొత్తవారికి చాన్స్
- మరోసారి బరిలో మంత్రులు కొట్టు, కారుమూరి
- పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం



సాక్షి ప్రతినిధి,ఏలూరు: ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచే వైఎస్సార్ సీపీ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాను శనివారం ప్రకటించారు. రెండు జిల్లాల్లో ఐదుగురు కొత్తవారికి అవకాశం ఇవ్వగా మిగిలిన స్థానాలను సిట్టింగులకు కేటాయించారు. గోదావరి జిల్లాల నేపథ్యానికి అనుగుణంగా సామాజిక సమీకరణల దృష్ట్యా అభ్యర్థులను ఎంపిక చేశారు. అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేయడంతోపాటు విద్యావంతులకు పార్లమెంట్ స్థానాల్లో అవకాశం ఇవ్వడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. సీనియర్ నేతలందరికీ యథాతథంగా సిట్టింగ్ స్థానాలనే కేటాయించారు.

ముగ్గురు మహిళలకు.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ముగ్గురు మహిళలకు అవకాశం లభించడం విశేషం. ప్రతిపక్ష కూటమి నుంచి ఒక్కస్థానం కూడా కేటాయించని పరిస్థితిలో వైఎస్సార్‌సీపీ మూడు స్థానాలు ఇవ్వడంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి ప్రస్తుతం మంత్రులుగా ఉన్న కొట్టు సత్యనారాయణ, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మాజీ మంత్రులుగా ఉన్న ఆళ్ల నాని, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, అలాగే భీమవరంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను ఓడించి సంచలన విజయం సాధించిన విప్ గ్రంధి శ్రీనివాస్ సిట్టింగుల స్థానాల నుంచే మళ్లీ బరిలో నిలిచారు.

బీసీలకు తొలి అవకాశం : ఏలూరు, నరసాపురం పార్లమెంట్ స్థానాలను తొలిసారిగా బీసీలకు కేటాయించారు. యాదవ సామాజికవర్గానికి చెందిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఏలూరు ఎంపీ అభ్యర్థిగా అవకాశం దక్కింది. లండన్‌లో గ్రాడ్యుయేషన్, అమెరికాలో ప్రత్యేక కోర్సులు పూర్తి చేసి కారుమూరి సేవా సమితి పేరుతో ఆయన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే న్యాయవాది, శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన గూడూరి ఉమాబాల నరసాపురం ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. భీమవరానికి చెందిన ఉమాబాల ఉన్నత విద్యావంతురాలు. 1995 నుంచి ఆమె రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. ఈ రెండు పార్లమెంట్ స్థానాల చరిత్రలో తొలిసారి బీసీ అభ్యర్థులు బరిలో నిలిచారు.

ఐదుగురు కొత్తవారికి..

ఏలూరు, నరసాపురం పార్లమెంట్ స్థానాల పరిధిలో ఐదుగురు కొత్తవారికి వైఎస్సార్‌సీపీ అవకాశం కల్పించింది. అది కూడా సామాన్యులకు దక్కటం విశేషం. ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ యాదవ్, నరసాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల, చింతలపూడి అసెంబ్లీ అభ్యర్థి రిటైర్డ్ రవాణా శాఖ అధికారి విజయరాజు, పోలవరం అసెంబ్లీ అభ్యర్థి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన రాజ్యలక్ష్మి, పాలకొల్లు అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) తొలిసారి ఎన్నికల బరిలో ఉన్నారు.

సామాజిక సమీకరణల దృష్ట్యా..
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సామాజిక సమీకరణలకు అనుగుణంగా, పార్టీ సీనియార్టీ ప్రధానంగా సీట్ల కేటాయింపు జరిగింది. సామాజికవర్గాల వారీగా కాపులకు 5, క్షత్రియులకు 3, బీసీలకు 2, ఎస్సీలకు 1, ఎస్టీలకు 1, వెలమకు 1, కమ్మకు 1 స్థానం కేటాయించారు. రెండు పార్లమెంట్ స్థానాలను బీసీల్లోని యాదవ, శెట్టిబలిజలకు కేటాయించారు.

రాజకీయాల్లో ఉద్దండులు : ఉమ్మడి జిల్లాలో మూడు దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ చక్రం తిప్పిన సీనియర్ నేతలు, సిట్టింగ్‌లు అత్యధికులకు మళ్లీ అవకాశం దక్కింది. శాసనసభ నియోజకవర్గాల వారీగా 1994 నుంచి క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న ఆళ్ల నాని ఏలూరు నుంచి, 1999 నుంచి ప్రజాక్షేత్రంలో ఉన్న మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నూజివీడు నుంచి, 2006 నుంచి రాజకీయాల్లో ఉన్న దూలం నాగేశ్వరరావు కైకలూరు నుంచి, 2006 నుంచి క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న పుప్పాల వాసుబాబు ఉంగుటూరు నుంచి, 2002 నుంచి రాజకీయాల్లో ఉన్న ముదునూరు ప్రసాదరాజు నరసాపురం నుంచి, 2004లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి జిల్లాలో కీలక నేతగా ఉన్న చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆచంట నుంచి, 1994లో రాజకీయాల్లోకి వచ్చి క్రియాశీలకంగా కొనసాగుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తాడేపల్లిగూడెం నుంచి, 2004లో జెడ్పీటీసీగా రాజకీయ అరంగేట్రం చేసిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మళ్లీ తణుకు నుంచి, డీసీసీబీ డైరెక్టర్‌గా, చైర్మన్‌గా సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్న పీవీఎల్ నర్సింహరాజు మళ్లీ ఉండి నుంచి, 2018 నుంచి క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచిన కొఠారు అబ్బయ్యచౌదరి మళ్లీ దెందులూరు నుంచి బరిలో నిలిచారు.

అన్ని స్థానాలూ గెలుస్తాం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీరంగనాథరాజు



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇస్తామని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం మాముడూరులో ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా లాకుపాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి తిరిగి ఆచంట అసెంబ్లీ స్థానాన్ని కేటాయించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జగన్‌పై రాష్ట్ర ప్రజలకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందని, 175 అసెంబ్లీ స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, పేదల సంక్షేమానికి భరోసా ఇచ్చిన సీఎం జగన్‌పై ప్రజలందరికీ విశ్వాసం ఉందన్నారు. టీడీపీ కారణంగా ఆచంట నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, తాము అభివృద్ధి చేస్తుంటే టీడీపీ నాయకులు ఓర్వలేక అడ్డుతగులుతున్నారని, పేదలకు పట్టాలు ఇస్తుంటే కుల వైషమ్యాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్ర ప్రజలు టీడీపీని పూర్తిగా తరిమికొడతారని అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండల పార్టీ అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు పాల్గొన్నారు.

గూడెం సీటును గెలిచి గిఫ్టుగా ఇద్దాం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం: వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఎంతో నమ్మకంతో తాడేపల్లిగూడెం సీటును కేటాయించారని, ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ, గౌరవాన్ని నిలబెట్టుకుంటూ భారీ మెజార్టీతో గెలిచి తాడేపల్లిగూడెం సీటును సీఎం జగన్‌కు గిఫ్టుగా ఇద్దామని డిప్యూటీ సీఎం, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నందమూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంపై, తనపై, కార్యకర్తలు, అభిమానులపై గౌరవంతో బాధ్యతను ఉంచి మళ్లీ టికెట్ కేటాయించారన్నారు. ఇది శుభ పరిణామమని, ఐకమత్యంగా పనిచేసి విజయం సాధిద్దామన్నారు. అందరం మళ్లీ గర్వంగా తలెత్తుకొని తిరగాలంటే వైఎస్సార్‌సీపీ గెలిచి మరలా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఈ విషయం గడపగడపకు వెళ్లినప్పుడు ప్రజలు ఆనందంగా చెబుతున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలన్నారు. కాపు సామాజికవర్గం అధికంగా ఉన్న గోదావరి జిల్లాల్లో తనపై గౌరవంతో సీఎం జగన్ ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు అందరం సమైక్యంగా ప్రజలు వద్దకు వెళదామని పిలుపునిచ్చారు. సీఎం జగన్ పాలనపై ప్రజలంతా ఆకర్షితులయ్యారన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

ఎన్నికల నగారా

- ఉమ్మడి జిల్లాలో కోడ్ అమలు
- వచ్చేనెల 18న నోటిఫికేషన్
- మే 13న పోలింగ్
- జూన్ 4న కౌంటింగ్





ఏలూరు జెడ్పీ కార్యాలయంలో విగ్రహాలకు ముసుగు వేసిన దృశ్యం

సాక్షి ప్రతినిధి,ఏలూరు: ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల ఎన్నికలకు సంబంధించి వచ్చే నెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో శనివారం నుంచి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కోడ్ అమలులోకి వచ్చింది. ఇదిలా ఉండగా ఇప్పటికే రాజకీయ వేడి తారాస్థాయికి చేరింది. అధికార వైఎస్సార్‌సీపీ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 14 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల ప్రచారంలో దూసుకువెళ్తుండగా టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కూటమి 14 అసెంబ్లీ స్థానాలకు 12 ప్రకటించి కైకలూరు, పోలవరం అసెంబ్లీ స్థానాలు, ఏలూరు, నరసాపురం పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను పెండింగ్‌లో ఉంచింది. రెండు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని కలెక్టర్లు వె.ప్రసన్న వెంకటేష్, సుమిత్‌కుమార్ గాంధీ ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికలకు వచ్చే నెల 18న నోటిఫికేషన్ విడుదల చేసి 25 వరకు నామినేషన్ స్వీకరణకు తుది గడువు కాగా, 26న పరిశీలన, 29న ఉపసంహరణ పూర్తి చేసి మే 13న పోలింగ్, జూన్ 4 కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్టు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ క్రమంలో ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏలూరులో 16.24 లక్షల ఓటర్లు : ఏలూరు పార్లమెంట్ స్థానం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,743 పోలింగ్ బూత్‌లను సిద్ధం చేశారు. జనవరి 22న సిద్ధం చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం 16,24,416 మంది ఓటర్లను గుర్తించారు. మహిళలు అత్యధికంగా 8,30,390, పురుషులు 7,93,897 మంది ఉన్నారు. అలాగే 129 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

'పశ్చిమ'లో 14.61 లక్షల ఓటర్లు
పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14,61,338 మంది ఓట్లు ఉన్నాయి. మహిళలు అత్యధికంగా 7,44,308, పురుషులు 7,16,956 మంది, థర్డ్ జెండర్స్ 74 మంది ఉన్నారు. మొత్తంగా 1,463 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏలూరు జిల్లా ఓటర్లు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్స్	మొత్తం
ఉంగుటూరు	1,01,152	1,04,177	5	2,05,,334
దెందులూరు	1,08,465	1,14,305	7	2,22,777
ఏలూరు	1,10,254	1,20,423	47	2,30,724
పోలవరం	1,22,201	1,30,380	11	2,52,592
చింతలపూడి	1,33,747	1,37,714	41	2,71,502
నూజివీడు	1,17,398	1,19,730	11	2,37,139
కైకలూరు	1,00,680	1,03,661	7	2,04,348
మొత్తం	7,93,897	8,30,390	129	16,24,416

పశ్చిమగోదావరి జిల్లా ఓటర్లు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ట్రాన్స్‌జెండర్స్	మొత్తం
ఆచంట	88,319	90,348	1	1,78,668
పాలకొల్లు	95,079	98,293	7	1,93,379
నరసాపురం	83,745	84,442	-	1,68,187
భీమవరం	1,22,228	1,29,023	50	2,51,301
ఉండి	1,03,414	1,13,583	2	2,22,999
తణుకు	1,13,780	1,19,296	6	2,33,082
తాడేపల్లిగూడెం	1,04,391	1,09,323	8	2,13,722
మొత్తం	7,16,956	7,44,308	74	14,61,338

ఎన్నికల నియమావళి అమలు

కలెక్టర్ సుమిత్‌కుమార్



భీమవరం (ప్రకాశంచౌక్): భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదల చేసిందని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఎన్నికల నియామవళి అమలులో ఉంటుందని, రాజకీయ పార్టీల ప్రచార బ్యానర్స్, కటౌట్లు, వాల్‌పోస్టర్లు, ఫొటోల తొలగింపు, రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలను వస్త్రం కప్పి ఉంచడం తదితర పనులన్నింటినీ నిర్ణీత గడువు లోపు అధికారులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గడువు అనంతరం ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
ఉద్యోగులు ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు మద్దతుగా పనిచేస్తున్నట్టు తెలిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ హెచ్చరించారు. శనివారం భీమవరం కలెక్టరేట్‌లో భీమవరం, నరసాపురం, ఉండి నియోజకవర్గాల ఆర్వోలు, ఎంపీడీఓలు, ఎన్నికల బృందాలకు ఐటీ యాప్స్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్భయంగా ఎన్నికల విధులు నిర్వహించాలని ఉద్బోధించారు. ప్రలోభాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని, నగదు, గిఫ్టులు, గ్యాస్ స్టౌలు, గ్యాస్ బండలు, లిక్కర్, బెడ్‌షీట్స్ తదితరాల పంపిణీని అడ్డుకోవాలన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, వారు ఎలాంటి అలసత్వం వహించకూడదన్నారు. ఫిర్యాదులు అందితే వెంటనే విచారణ చేయాలన్నారు.

చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా : చెక్‌పోస్టుల వద్ద నిఘా పటిష్టంగా ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం, వస్తువులు తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్ఎస్‌టీ బృందం కచ్చితంగా సివిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చర్యలను వివరించాలన్నారు. ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాలు ఈఎస్ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అలాగే సీ-విజిల్, ఈఎస్ఎంఎస్ యాప్‌లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, డీఆర్వో జె.ఉదయ భాస్కరరావు, ఆర్డీఓలు ఎం.అచ్యుత అంబరీష్, కె.శ్రీనివాసులు రాజు, ఎన్నికల సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లాలో పటిష్టంగా..
ఏలూరు(మెట్రో): సార్వత్రిక ఎన్నికల సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఎన్నికల నియమావళి (కోడ్) అమలులోకి వచ్చిందని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించగా ఏలూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్, అధికారులు వర్చ్యువల్‌గా వీక్షించారు. వచ్చేనెల 18న నోటిఫికేషన్ విడుదల, 25న నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్‌కు తెలిపారు.

రీసర్వేలో పశ్చిమ ముందంజ

- వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష అమలులో అగ్రస్థానం
- మూడు దశల్లో జిల్లాలో 174 గ్రామాల్లో 2.22 లక్షల ఎకరాల్లో సర్వే పూర్తి
- 69వేల భూహక్కు పత్రాల పంపిణీ.. జూన్ నుంచి నాలుగో విడత సర్వే

వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో చేపట్టిన భూముల రీసర్వేలో రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లా ముందంజలో ఉంది. 2020 ఏడాదిలో ప్రారంభించిన భూముల రీసర్వే జిల్లాలో శరవేగంగా సాగింది. ఇప్పటివరకు మూడు దశల్లో 174 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి రైతులకు 80 శాతం భూహక్కు పత్రాలను యంత్రాంగం అందజేసింది. అలాగే రైతుల సమస్యలను కూడా నూరుశాతం పారదర్శకంగా పరిష్కరిస్తోంది.



తాడేపల్లిగూడెంలో భూములను రీసర్వే చేస్తున్న దృశ్యం (ఫైల్)

భీమవరం (ప్రకాశం చౌక్): జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో ఉన్న 5,15,510 ఎకరాలను రీసర్వే చేయాలనేది లక్ష్యం కాగా, వైఎస్సార్ జగనన్న భూహక్కు, భూరక్ష పథకంలో ఇప్పటివరకు మూడు దశల్లో 2,22,934 ఎకరాల్లో రీసర్వే పూర్తి చేశారు. జిల్లాలోని 20 మండలాల్లో 174 గ్రామాల్లో రీ సర్వే జరిగింది. మరో 120 గ్రామాల్లోని 2,92,576 ఎకరాల్లో రీసర్వే చేయాల్సి ఉంది.

69,624 భూహక్కు పత్రాల పంపిణీ

జిల్లాలో భూసర్వే ఫేజ్–1లో 16 మండలాలకు 16 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రీసర్వే చేపట్టి 94,12.07 ఎకరాలను రీసర్వే చేశారు. ఫేజ్–1లో 6,177 మంది రైతులకు భూహక్కు పత్రాలు అందించారు. ఫేజ్–2లో 20 మండలాలకు 54 గ్రామాల్లో రీసర్వే చేపట్టి 57,206.76 ఎకరాల్లో రీ సర్వే పూర్తి చేశారు. ఈ ఫేజ్‌లో 30,199 మంది రైతులకు భూక్కు పత్రాలు అందించారు. ఫేజ్–3లో 20 మండలాల్లో 104 గ్రామాల్లో 1,56,206.27 ఎకరాల్లో సర్వే పూర్తి చేశారు. ఫేజ్–3లో 33,248 మంది రైతులకు భూహక్కు పత్రాలు అందజేశారు. నూతనంగా రీ సర్వే చేసిన భూములను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి రికార్డును భద్రపరుస్తున్నారు.

1.15,354 సరిహద్దు రాళ్ల ఏర్పాటు

జిల్లాలో మూడు దశల రీసర్వేలో ఇప్పటివరకు సర్వే చేసిన భూముల సరిహద్దుల్లో 1,15,354 సర్వే రాళ్లను పాతించారు. ఇందులో ఫేజ్–1లో 23,612, ఫేజ్–2లో 49,880, ఫేజ్–3లో 41,862 రాళ్లను ఏర్పాటు చేశారు.

రైతుకు రూ.10 వేల నుంచి రూ.15 వేల ఆదా

రైతులు ఎవరైనా తమ భూమి విస్తరణలో తేడా ఉన్న లేదా భూవివాదాలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో అధునిక పరికరాలతో పక్కాగా సర్వే చేసి సరిహద్దు రాళ్ల ఏర్పాటుకు రూ.10 వేల నుంచి రూ. 15 వేలు ఖర్చు అయ్యేది. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉచితంగా భూములను రీసర్వే చేయించడం వల్ల రైతులకు భూ సమస్యలు, భూవివాదాలు తొలగి ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. డ్రోన్, రోవర్ వంటి ఆధునిక పరికరాలతో పక్కాగా సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తున్నారు. ఎక్కడైనా సర్వేలో సాంకేతిక లేదా విస్తరణ, హద్దుల నిర్ణయంలో లోపం ఉంటే ప్రత్యేకంగా రీ సర్వే కోసం నియమించిన డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తున్నారు.

రైతుల్లో హర్షం

98 ఏళ్ల తర్వాత భూముల రీసర్వే చేపట్టడంపై జిల్లాలోని రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఎప్పుడో బ్రిటిష్ హయాంలో జరిగిన సర్వేలో పొందిన పరిచిన రికార్డులు పాడవడం, భద్రతలో ఇబ్బందులు, వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలకు చెక్ పెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూముల రీసర్వే చేయించడం అభినందనీయమని రైతులు అంటున్నారు.

రీసర్వే వల్ల మేలు జరిగింది



మా గ్రామంలో నాకు 60 సెంట్ల భూమి ఉంది. పట్టదారు పాస్‌బుక్‌లో 50 సెంట్లుగా నమోదైంది. రీసర్వేలో నా పొలం సర్వే చేసి 60 సెంట్లు ఉన్నట్లు నిర్ధారణ చేశారు. 60 సెంట్ల భూమి కలిగి ఉన్నట్లుగా భూహక్కు పత్రాలు అందజేసి రికార్డుల్లో నమోదు చేశారు. రీసర్వే వల్ల నాకు మేలు జరిగింది. ఈ పథకం వల్ల భూసమస్య పరిష్కారమవుతున్నాయి.

– పేరిచర్ల నరసింహరాజు, కలగంపూడి, యలమంచిలి మండలం

రికార్డుల్లో తక్కువగా ఉంటే సరిచేశారు



మా గ్రామంలో నాకు 1.69 సెంట్ల భూమి ఉండగా, రికార్డుల్లో 1.50 సెంట్లు మాత్రమే ఉంది. ఈ విషయం నాకు తెలీదు. రీసర్వేలోనే ఇది వెలుగులోకి వచ్చింది. అధికారులు రీసర్వే చేయడం వల్ల వాస్తవ భూమి 1.69 సెంట్లు ఉన్నట్లు గుర్తించి రికార్డుల్లో నమోదు చేశారు. రీ సర్వే ద్వారా వాస్తవ విస్తరణ, హద్దులు గుర్తిస్తున్నారు. ఇది చాలా మంచి పథకం.

– భోగిరెడ్డి కుమారి, యనమదుర్రు

69 వేల మంది రైతులకు భూహక్కు పత్రాలిచ్చాం



జిల్లాలో మూడు దశల్లో భూ రీసర్వే పూర్తయింది. 2.22 లక్షల ఎకరాల్లో సర్వే చేసి 69 వేల మంది రైతులకు భూహక్కు పత్రాలు అందించాం. రీసర్వేలో సర్వే శాఖ నుంచి 370, రెవెన్యూ నుంచి 350 మంది, డిప్యూటీ తహసీల్దార్లు 20 మంది పనిచేస్తున్నారు. సర్వే పూర్తి చేసిన భూములకు సంబంధించి రైతులకు భూ హక్కు పత్రాలు ఇప్పటికే అందించాం. సర్వే పూర్తి చేసిన భూముల్లో సర్వే రాళ్లను కూడా పాతిస్తున్నాం. నాలుగో విడత రీసర్వేను జూన్‌లో ప్రారంభిస్తాం. రీ సర్వే కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నాం.

– సుమిత్‌కుమార్ గాంధీ, కలెక్టర్

జిల్లాలో మూడు దశల్లో జరిగిన భూముల రీసర్వే వివరాలు

మండలం	గ్రామాలు	ఫేజ్–1	ఫేజ్–2	ఫేజ్–3	మండలం	గ్రామాలు	ఫేజ్–1	ఫేజ్–2	ఫేజ్–3
ఆకివీడు	8	–	3448.43	11832.97	నర్సాపురం	7	883.16	–	6717.27
భీమవరం	6	548.89	2244.32	7532.13	పాలకొల్లు	6	405.77	2228.42	3452.89
గణపవరం	13	–	5453.52	4878.28	పెనుగొండ	11	251.81	–	13629.60
కాళ్ల	8	493.60	5138.24	7701.88	పెనుమంట్ర	6	304.51	–	6659.77
పాలకోడేరు	12	–	4704.87	13071.38	పోడూరు	7	770.31	–	6745.45
ఉండి	14	713.01	2378.73	16845.21	అత్తిలి	13	500.20	7226.30	8192.34
వీరవాసరం	11	580.10	8352.96	5527.45	ఇరగవరం	14	290.71	–	9224.97
ఆచంట	4	390.02	–	4591.74	పెంటపాడు	16	125.20	8159.72	10477.70
యలమంచిలి	6	530.85	–	5637.50	తాడేపల్లిగూడెం	8	0000	6690.55	11697.23
మొగల్తూరు	1	1865.12	–	–	తణుకు	3	768.81	1180.68	1790.50

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొన్నమండ



పాలకోడేరు: రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసి 175 నియోజక వర్గాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు విజయదుందుభి మోగించేలా కృషి చేస్తామని పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పొన్నమండ బాలకృష్ణ అన్నారు. తనను ఈ పదవిలో నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఉభయగోదావరి జిల్లాల పార్టీ కో–ఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రీజనల్ కో–ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌రావు, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్, ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిపల్లి మంగరాజు, పార్టీ నాయకులు చల్లబోయిన పాపారావు, గొట్టుముక్కల శివాజీ రాజు, బల్ల పరమేశ్వర రావు కృతజ్ఞతలు తెలిపారు.

నిట్ ఆచార్యునికి జాతీయ ప్రాజెక్టు

తాడేపల్లిగూడెం: ఏపీ నిట్‌లో ఫిజిక్స్ ఆచార్యుడు డాక్టర్ మాచవరపు రాముడుకు రూ.25 లక్షల విలువైన జాతీయ ప్రాజెక్టు మంజూరైనట్టు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ దినేష్ శంకరరెడ్డి శనివారం తెలిపారు. స్పింట్రోనిక్ అనువర్తనాల కోసం మాంగనీస్ ఆధారిత యాంటీ ఫెరోమాగ్నెట్ హ్యూస్లర్ పదార్థాల అభివృద్ధి అనే ప్రాజెక్టుకు సంబంధించి రాముడు పనిచేయనున్నారు. పదార్థాల అయస్కాంత లక్షణాలను, స్పింట్రోనిక్స్‌లను సాధ్యమయ్యే అనువర్తనాలను మెరుగుపరచడంలో మూలకం పాత్రను పరిశోధించనున్నారు. భారత ప్రభుత్వ ఆధీనంలోని సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు కోర్ రీసెర్చ్ గ్రాంట్ నుంచి రూ.25 లక్షలు దీని కోసం కేటాయించనుంది. రాముడిని ఇన్‌చార్జి డైరెక్టర్ బీఎస్ మూర్తి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ దినేష్‌రెడ్డి అభినందించారు.

ఇంటర్ బ్రిడ్జి పరీక్షలకు జనరల్ విద్యార్థుల గైర్హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఇంటర్మీడియట్ బ్రిడ్జి కోర్సు పరీక్షల్లో భాగంగా శనివారం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జిల్లాలో ఎంపిక చేసిన 12 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 102 మంది జనరల్ విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఒక్కరు కూడా హాజరు కాలేదు. అలాగే 1674 మంది ఒకేషనల్ విద్యార్థులకు గాను 1235 మంది హాజరు కాగా 541 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని ప్రశాంతంగా జరిగాయని జిల్లా వృత్తివిద్యా అధికారి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కన్వీనర్ బీ. ప్రభాకర రావు తెలిపారు.

టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

- రేపటి నుంచి పబ్లిక్ పరీక్షలు
- జిల్లాలో 127 కేంద్రాలు
- 27,426 మంది విద్యార్థులు



వీరవాసరం మండలం రాయకుదురులో పరీక్షా కేంద్రాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం

భీమవరం: జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. ఈనెల 18న పరీక్షలు ప్రారంభమై 30న ముగియనున్నాయి. ఈ మేరకు జిల్లాలో 127 కేంద్రాలను సిద్ధం చేశారు. మొత్తం 27,426 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉంది. ఏ సెంటర్స్ 15, బీ సెంటర్స్ 61, సీ సెంటర్స్ 51 ఉన్నాయి. రెగ్యులర్ విద్యార్థులు 21,341 మంది కాగా వీరిలో బాలురు 10,775 మంది, బాలికలు 10,566 మంది ఉన్నారు. ఒకసారి ఫెయిలైన విద్యార్థుల్లో 3,849 మంది బాలురు, 2,236 మంది బాలికలు ఉన్నారు.

1,390 మంది ఇన్విజిలేటర్లు : పరీక్షల నిర్వహణకు జిల్లాలో 1,390 మంది ఇన్విజిలేటర్లను, 127 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 127 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 15 మంది అడిషినల్ డిపార్ట్‌మెంటల్ అధికారులు, 44 మంది కస్టోడియన్లను నియమించారు. అలాగే ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్స్, 24 మంది రూట్ ఆఫీసర్స్, పరీక్షా పత్రాల పంపిణీకి 16 మంది రూట్ ఆఫీసర్లను నియమించారు. జిల్లాలో ఆరు సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు.

ఆరు సమస్యాత్మక కేంద్రాలు

- తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను ఏపీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్
- పెంటపాడు మండలం అలంపురం జెడ్పీ హైస్కూల్
- పెనుమంట్ర జెడ్పీ హైస్కూల్,
- ఆచంట మండలం ఎంపీ పాలెం జెడ్పీ హైస్కూల్
- పాలకోడేరు మండలం శృంగవృక్షం జెడ్పీ హైస్కూల్
- నరసాపురం మండలం సీతారామపురం ఏపీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్

పరీక్షా తేదీలు

18న ఫస్ట్ ల్యాంగ్వేజ్, 19న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లిష్, 22న లెక్కలు, 23న ఫిజికల్ సైన్స్, 26న బయోజికల్ సైన్స్, 27న సోషల్ స్టడీస్, 28న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్–1, 30న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్–2, ఎస్ఎస్‌సీ ఒకేషనల్ కోర్సు పరీక్షలు నిర్వహిస్తారు.

పరీక్షల సమయం

రోజూ ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమై మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఉంటుంది.

ఏర్పాట్లు పూర్తి



మాట్లాడుతున్న డీఈఓ వెంకటరమణ

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, పరీక్షల పర్యవేక్షణాధికారి ఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం భీమవరం కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్, అవాంఛనీయ సంఘటనకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులకు తాగునీరు, కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో చేరుకోవచ్చని చెప్పారు. డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ తిరుపతిరాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత పదవీకాలం పొడిగింపు



పీవీఎల్ నుంచి పత్రాన్ని అందుకుంటున్న అనిత

ఉండి: రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్రపాటి అనిత పదవీ కాలాన్ని మరో రెండేళ్లపాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను శనివారం ఉదయం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు నుంచి ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు సేవ చేయాలన్నారు. అనిత మాట్లాడుతూ రాజకీయంగాను, ఆర్థికంగా ఎంతో వెనుకబడిన తనను గుర్తించిన ముఖ్యమంత్రి జగనన్నకు, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజుకు రుణపడి ఉంటానని, ఎన్నికల్లో వారి విజయానికి కృషి చేస్తానన్నారు. క్రైస్తవ సమాజ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతాంజలి మృతిపై సీబీఐతో విచారణ చేయించాలి



ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న సామాజిక న్యాయ పోరాట సమితి నాయకులు

తణుకు టౌన్: తెనాలికి చెందిన గొల్తి గీతాంజలి మృతిపై ప్రభుత్వం సీబీఐతో విచారణ జరిపించాలని సామాజిక న్యాయ పోరాట సమితి డిమాండ్‌చేసింది. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సమితి ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకులు పేరూరి మురళీకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అందుకున్న ఆనందంలో మీడియా ఎదుట ఆనందం వ్యక్తం చేయడమే గీతాంజలి చేసిన నేరంగా సోషల్ మీడియాలో అవమానకరమైన రీతిలో పోస్టులు చేయడంతో మనస్తాపంతో గీతాంజలి ఆత్మహత్య చేసుకుందన్నారు. గీతాంజలి వంటి అమాయకులు కొంతమంది వికృత క్రీడలకు బలికాకుండా కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. అనంతరం ఆర్ఐ భవానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి అంబేడ్కర్, జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రవీంద్ర, రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ నీలం మాల్యాద్రి, విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడుగు రాము, న్యాయవాదులు బింకం రవి, బీ వెంకటేశ్వరరావు, సుందరరావు, శొంఠ్యాన చిన్న, పేరూరి మోహన్, సీపీఎం నాయకులు పీవీ ప్రతాప్, గార రంగారావు, ఎస్సీ సంఘం నాయకులు కొండే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాయకర్‌కు టికెట్‌పై సమాచారం లేదు

కొత్తపల్లి ప్రకటనతో జనసేనలో గందరగోళం



మోటార్‌సైకిల్ ర్యాలీ చేస్తున్న మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు

నరసాపురం: నరసాపురం జనసేన టికెట్ బొమ్మిడి నాయకర్‌కు కేటాయించినట్టుగా తనకు సమాచారం లేదని మాజీ మంత్రి, ఇటీవల జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శనివారం సాయంత్రం కొత్తపల్లి తన అనుచరులతో కలిసి రుస్తుంబాదలోని తన నివాసం నుంచి పట్టణంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టికెట్ ఎవరికైనా కేటాయిస్తే పార్టీలో నాయకులకు సమాచారం ఉంటుంది కదా అని ప్రశ్నించారు. చిలకలూరిపేటలో ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, తమ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌లు నిర్వహించనున్న సభకు సంఘీభావంగా తాను ర్యాలీ చేశానని చెప్పిన ఆయన నరసాపురం టికెట్ కేటాయింపుపై ఇచ్చిన ట్విస్ట్ జనసేన వర్గాల్లో చర్చనీయాంశమైంది. మరోవైపు మూడు రోజుల క్రితం బొమ్మిడి నాయకర్ తనకు టికెట్ కేటాయిస్తూ పవన్‌కల్యాణ్ లెటర్ ఇచ్చారని ప్రకటించడంతో పాటు ఆ మేరకు ఆయన ప్రచారం కూడా చేసుకుంటున్నారు. తాజాగా కొత్తపల్లి ర్యాలీ, టికెట్ కేటాయింపు విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించలేదని చెప్పడం జనసేన వర్గాల్లో గందరగోళానికి తెర తీసింది. పైగా కొత్తపల్లి తాను ప్రతి ఎన్నికల్లోనూ పోటీలో ఉన్నానని చెప్పారు. దీంతో ఆయన టికెట్ రాని పక్షంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారనే ప్రచారం కూడా సాగుతోంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజునే నరసాపురం జనసేనలో కొత్త తలపోట్లు ప్రారంభమయ్యాయి. రానున్న రోజుల్లో తెర వెనుక జరుగుతున్న టికెట్ రేస్ విభేదాలు రోడ్డెక్కే పరిస్థితి కనిపిస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

నూతిలో పడి యువకుడి మృతి

పాలకొల్లు సెంట్రల్: పూలపల్లిలో నూతిలో పడి ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అడపా నానిరాజు (26) శుక్రవారం రాత్రి పని నుంచి ఇంటికి వచ్చి భోజనం చేసి రాత్రి 8 గంటల సమయంలో బయటకు వెళ్లాడు. రాత్రి ఎంతసేపటికి ఇంటికి రాలేదు. ఇదిలా ఉండగా, రాజు సోదరి బాత్‌రూమ్‌కు వెళ్లేందుకు నూతిలో నీళ్లు తోడదామని వెళ్లగా అక్కడ బకెట్ కనిపించలేదు. ఏమైందని నూతిలో చూసేసరికి కాళ్లు కనిపించడంతో వెంటనే కేకలు వేసింది. తల్లి సరోజిని స్థానికులు, పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందిని రప్పించగా, నూతిలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీయగా అది నానిరాజుదిగా గుర్తించారు. తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై బాదం శ్రీనివాస కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధిలో తాడేపల్లిగూడెం ముందంజ

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రగతి పరుగులు తీసింది. అభివృద్ధిలో చెరగని ముద్ర వేసింది. అన్నిరంగాల్లో దూసుకుపోయింది. నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా మారింది. గూడెంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన దైన ముద్ర వేశారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నేరుగా రూ.కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశారు. పేదలు , అల్పాదాయ వర్గాల కుటుంబాల ముఖాల్లో చిరునవ్వు చిరునామాగా మారింది. పండుటాకులకు పెన్షన్ కానుక టెన్షన్ లేకుండా చేసింది. అభిమానంతో ఏదో ఒకటి చేసు కుందామనుకొనే వారికి చేయూత, చేదోడు, ఆసరా వంటివి ఆక్సిజన్‌లా పని చేస్తున్నాయి. ప్రతి ఇంట్లో విద్యాదీపాలు కాంతులీనుతు న్నాయి. సరస్వతీ కటాక్షం ద్వారా ఇళ్లకు లక్ష్మీ కటాక్షం కూడా సంప్రాప్తిస్తుంది. అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్‌లకు గౌరవం దక్కుతోంది. కృషీ వలులకు రైతు భరోసా ద్వారా కొండంత అండ దొరికింది. నిలువనీడలేని కుటుంబాలకు గూడు దక్కింది. ఆరోగ్య సేవలు వాకిట ముంగిటకే అందు తున్నాయి. ఇది ప్రజాప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్న రీతిలో నియోజకవర్గంలో అన్ని వర్గాలకు ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్య నారాయణ పర్యవేక్షణలో సంక్షేమ ఫలాలు అందు తున్నాయి. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జూన్ 2019 నుంచి జూన్ 2023 వరకు వివిధ పథకాల ద్వారా కేవలం నాలుగేళ్ల వ్యవధిలోనే 1,070 కోట్ల 90 లక్షల 36వేల 940 రూపాయల లబ్ధి సంక్షేమ పథ కాల రూపంలో అందింది. రహదారులు, మౌలిక వసతుల కల్పన ద్వారా వేల కోట్ల రూపాయలను నియోజకవర్గంలో వెచ్చిస్తున్నారు. అంటే సంవత్సరా నికి 250 కోట్లకు పైగా నెలకు 21 కోట్లకు పైగా, రోజుకు సరాసరి రూ.70లక్షలు దాటి సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి. సీఎం జగన్‌మో హన్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్య నారాయణ ద్వారా నియోజకవర్గం అభివృద్ధి పథం లో దూసుకు పోతుంది. అన్ని వర్గాలు మళ్లీ జగనే రావాలి. కావాలంటూ ఆశీర్వదిస్తున్నారు.



ఇది కదా అభివృద్ధి

వైఎస్సార్ పెన్షన్ కానుక : 32499 - 337, 21,56054, జగనన్న అమ్మ ఒడి : 29886-100, 75,17,579, వైఎస్సార్ చేయూత : 15781- 44,89,21,120, వైఎస్సార్ ఆసరా : 47362- 950000145, వైఎస్సార్ రైతు భరోసా : 33074- 1041981950, ఇంటి నిర్మాణానికి నేరుగా చెల్లింపు : 7001-2064694689, వైఎస్సార్ సున్నా వడ్డీ : 55292-2211129810, వైఎస్సార్ కాపునేస్తం : 7853-193274500, ఉచిత పంటల బీమా : 13171-244790989, జగనన్న విద్యా దీవెన : 13949-333555499, జగనన్న వసతి దీవెన : 10351-244817282, వైఎస్సార్ నేతన్న నేస్తం : 96-6696000, వైఎస్సార్ ఈబీసీ నేస్తం : 3253- 46166099, వైఎస్సార్ బీమా : 523-80439998, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ : 10575- 11166115281, వైఎస్సార్ వాహన మిత్ర : 1618- 32367325, సున్నా వడ్డీ పంట రుణాలు: 14647-155606998.

ఇతర పథకాలు

జగనన్న చేదోడు : 3859-63700102, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ : 3448-110173572, వైఎస్సార్ మత్స్య కారభరోసా : 06-90000, ఆగ్రిగోల్డ్ : 1369-11133801, వైఎస్సార్ లా నేస్తం : 09-1320000, వైఎస్సార్ కల్యాణ మస్తు, షాదీతోఫా : 98-7190000, అర్చకులు, ఇమాంలు,పాస్టర్లకు సాయం : 460-4807662, మొత్తం : 4,06,180 లబ్ధి దారులు

నాన్ డీబీటీ పథకాల లబ్ధి

జగనన్న తోడు : 5721-96105926, జగనన్న గోరు ముద్ద : 18662-126435781, జగనన్న విద్యా కానుక : 57182-158528250, ఇళ్ల స్థలాలు(భూసే కరణ, పరిహారం చెల్లింపు) : 4792-601458000, మొత్తం : 86,357 లబ్ధిదారులు, మొత్తం లబ్ధి పొం దిన వారు : 4,92,537

నియోజకవర్గంలో అభివృద్ధి

గ్రామ సచివాలయాలు : 47-20కోట్ల49లక్షల 20 వేలు, రైతు భరోసా కేంద్రాలు : 47-1124 లక్షలు, వెల్‌నెస్ కేంద్రాలు : 34-707లక్షలు, మిల్క్‌కలెక్షన్ సెంటర్లు : 06-88లక్షలు, డిజిటల్ లైబ్రరీ : 02-32 లక్షలు, తాడేపల్లిగూడెం పట్టణంలో సంక్షేమం- 311,220,2204కోట్లు, తాడేపల్లిగూడెం మండలంలో సంక్షేమం : 513,90,85,613కోట్లు, పెంటపాడు మం డలంలో సంక్షేమం: 245,77,49,123 కోట్లు,
మొత్తం : 1070,90,036,940 కోట్లు



నియోజకవర్గంలో నిర్మించిన గ్రామ సచివాలయం



వైఎస్సార్ ఆరోగ్యకేంద్రం , రామన్నగూడెం



నాడు నేడులో నిర్మించిన జిల్లా పరిషత్ హైస్కూల్

జగన్ మావయ్య వల్ల చదువుకోగలుగుతున్నాను



జగన్ మావయ్య వల్ల బీ.ఫార్మసీ చదువుకోగలుగుతు న్నాను. మాది పెంటపాడు మండలం జట్లపాలెం, నాకు విద్యాదీవెన ద్వారా 45 వేలు, వసతి దీవెన ద్వారా పదివేల రూపాయలు వచ్చాయి. నా చదువు విషయంలో కుటుం బంపై భారం పడకుండా ఇష్టంగా కష్టం లేకుండా చదువు కోగలుగుతున్నాను. **-నౌడు దేవికాభవానీ , జట్లపాలెం**

చేయూత దక్కింది



మాది అల్పాదాయ వర్గానికి చెందిన కుటుంబం. ఇంట్లో ఇద్దరూ రెక్కల కష్టం చేసుకోవాల్సిందే. జగనన్న దయ వల్ల నాకు ఉన్న ఒక్కనాొక్క బిడ్డకు అమ్మ ఒడి వచ్చిం ది. నాకు కూడా వైఎస్సార్ చేయూత ద్వారా అందిన లబ్ధితో చిరు వ్యాపారం చేసుకోగలుగుతున్నాను.

- నలమాటి విజయలక్ష్మి

సేవ చేసే భాగ్యం దొరికింది



వలంటీర్‌గా నాకు 50 కుటుంబాలకు సేవ చేసే భాగ్యం దొరికింది. కదలలేని స్థితిలో ఉన్న వారికి, వయోభారంతో బాధపడేవారి ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేస్తున్నారు. ఇతర అవసరాలు నా పరి ధిలో సేవచేసే అవకాశం కలిగింది.**-రాపాక వెంకటేష్ , ఒకటో వార్డు వలంటీర్**

ప్రభుత్వ ఆసరాతో ముందుకు



ప్రభుత్వ ఆసరాతో కుటుంబానికి చేయూత దక్కింది. అమ్మ ఒడి నాలుగు సార్లు పిల్లలకు వచ్చింది. వైఎస్సార్ ఆసరా వచ్చింది. జగనన్న ఇళ్లు కింద సెంటు స్థలం వచ్చింది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాను. **-గండిమేను సుమ , గృహిణి**

తణుకులో వైఎస్సార్ సీపీ శ్రేణుల సంబరాలు

- ఎమ్మెల్యే అభ్యర్థిగా కారుమూరి పేరుతో అభిమానుల కేరింతలు
- మిన్నంటిన జై జగన్, జై కారుమూరి నినాదాలు



తణుకు నరేంద్ర సెంటర్‌లో సంబరాలు జరుపుకుంటున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తణుకు అసెంబ్లీకి కారుమూరి వెంకట నాగేశ్వ రరావు పేరును ప్రకటించడంతో శనివారం తణుకులో వైఎస్సార్ సీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. తణుకు నియోజకవర్గంలో పెత్తందారీ వ్యవస్థగా ఉన్న టీడీపీ కంచుకోటను ఢీకొట్టి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదా రుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై నమ్మకముంచి మరోమారు సీటు ప్రకటించడంతో పార్టీ శ్రేణులతో పాటు కారుమూరి అభిమానులు కేరింతలు కొట్టారు. బాణాసంచా కాల్పులతో తణుకు పట్టణాన్ని హోరెత్తించారు. తణుకు పార్టీ కార్యాలయం, నరేంద్ర సెంటర్‌లో పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరై జైజగన్, జైకా రుమూరి అనే నినాదాలతో గొంతెత్తారు. అంతేకాకుం డా తణుకు అసెంబ్లీతో పాటు నరసాపురం పార్లమెం ట్ అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన మహిళ గూడూరి ఉమాబాల, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ పేర్లను ప్రకటించడంతో బీసీ వర్గాలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైస్ చైర్మన్ మారిశెట్టి శివశంకర్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, తణుకు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి సూరిబాబు, పట్టణ మహి ళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, ఝాన్సీ లారెన్స్, పైబోయిన ఏసుబాబు, కుడుపూడి చంద్రరావు, గెద్దాడ శ్రీకాంత్, కట్టా కిషోర్, పుల్లెపు సూర్యచంద్రరావు, షేక్ బాజీ, డీజే అమూల్యారావు, కంచుమర్తి విశ్వేశ్వర రావు, గారపాటి సత్యనారాయణ, ఎం.లలిత, సతీష్, ఉమ్మిడిసింగ్ శ్రీనివాస్, వై.రామకృష్ణ, సలీం తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నిజం చేసిన జగనన్న

రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



వేల్పూరులో జగనన్న కాలనీని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు టౌన్: చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నిరుపేదలకు సొంతింటి కల నిజం చేసిన ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. శనివారం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం లో నిర్మించిన జగనన్న కాలనీ మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణి కంగా పేదలందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకా లను అందజేశామన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదును బ్యాం క్ ఖాతాల ద్వారా ప్రత్యక్షంగా బ్యాంక్ బదిలీ చేయడం ద్వారా అవినీతి నిర్మూలించామని తెలిపారు. ఒక్క రూపాయి కూడా వృధాగా పోకుం డా ప్రతి రూపాయి పేదల సంక్షేమానికే వినియోగిం చిన ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమని చెప్పారు. వేల్పూరు గ్రామంలోని జగనన్న కాలనీలో తాగునీటి అవసరాల కోసం జల్‌జీవన్ మిషన్ పథ కంలో నిర్మించే మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి మంత్రి కారుమూరి శంకుస్థాపన చేశారు. అదే విధం గా వేల్పూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీసీ డ్రెయిన్‌లను ప్రారంభించారు.

మండపాక రైతుల కల నెరవేర్చిన కారుమూరి

మండలంలోని మండపాక గ్రామ రైతులు చిరకాల స్వప్నం వేయింగ్ బ్రిడ్జి ఏర్పాటు రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కృషితోనే సాకా రమైందని గ్రామ రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండపాక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తూనికల వంతెన (వేయింగ్ బ్రిడ్జి)ని మంత్రి కారుమూరి ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, సొసైటీ అధ్యక్షురాలు విజయా మూర్తి, గ్రామ సర్పంచ్ జానా వెంకటలక్ష్మీ, ఎంపీ టీసీ కాళ్ల సన్యాసిరావు, మండల ఎస్సీ సెల్ అధ్య క్షుడు జంగం ఆనంద్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, వేల్పూరు గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీలు చుండ్రు శ్యామల, విజయ దుర్గ, కత్తుల జస్పాల్, కర్రెళ్ల ప్రసాద్, సుబ్రహ్మణ్యం, రమణమూర్తి, తదిత రులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 818 కేసుల పరిష్కారం



తణుకులో కేసులు పరిష్కరిస్తున్న నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి, తదితరులు

తణుకు అర్బన్: తణుకు కోర్టులో శనివారం నిర్వ హించిన జాతీయ లోక్ అదాలత్‌లో 818 కేసులను న్యాయమూర్తులు పరిష్కరించారు. జిల్లా న్యాయసే వాధికార సంస్థ ఆదేశాల మేరకు తణుకు కోర్టులో మండల న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి ఆధ్వర్యాన 4 బెంచ్‌లుగా నిర్వహించిన జాతీయ లోక్ అదాల త్‌లో పెండింగ్ కేసులు 182, ప్రీలిటిగేషన్ 30, అడ్మి షన్ కేసులు 19, బెంచ్‌కోర్టు కేసులు 587 రాజీ చేసి నట్లు న్యాయమూర్తులు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రూ. 98,04,710లు విలువచేసే కేసులు రాజీ చేశారు. ఈ లోక్ అదాలత్‌లో కక్షిదా రులు, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం 830 కేసుల పరిష్కారం

తాడేపల్లిగూడెం (టీఓసీ): రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాలు మేరకు శనివారం తాడేపల్లిగూడెం లో జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించారు. 11వ అడిషనల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డి.సత్యవతి పర్యవేక్షణలో సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్యకిరణ్ శ్రీ,, సెకండ్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ.అ న్నామణి, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.అరుంధతి ఆధ్వర్యంలో మొత్తం వివిధ 830 కేసులు ఈపీలు, ఓఎస్, సీసీలు, ఎక్సైజ్, ఎన్‌ఐ యాక్ట్‌లు, ఎంసీ కేసుల, అప్పీల్, బెంచ్ కోర్టు కేసులు, బీఎస్ఎన్ ఎల్, ఎస్‌బీఐ పరిష్కరించారు. దీని నిమిత్తం రూ 1 కోటి 3 లక్షల 76 వేలు విలువ చేసే కేసులు పరి ష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పిరెడ్డి, న్యాయవా దులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ నాగరాజు

తణుకు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు విని యోగించుకోవాలని తణుకు సీఐ ఎం.నాగరాజు పేర్కొన్నారు. పోలీసు బల గాలతో శనివారం తణుకు పట్టణంలో కవాతు నిర్వ హించిన అనంతరం పాత వూరు ఎన్టీఆర్ పార్కు వద్ద ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సీఐ మాట్లాడారు. ఎలాం టి ప్రలోభాలకు గురి కాకుండా ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. ఎవరైనా రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు సమాచారం ఉంటే అధికారులకు సమాచారం అందించాలని లేకపోతే ఎన్నికల కమిషన్‌కు చెందిన యాప్‌లో వివరాలు పొందుపరచాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పట్టణంలో కవాతు నిర్వహించామని చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్‌ఐలు కె.శ్రీనివాస్, ఎం .అప్పారావు, ట్రాఫిక్ ఎస్‌ఐ జానా సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధికి చిరునామా జగనన్న ప్రభుత్వం



ఉరదాళ్లపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కారుమూరి

అత్తిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో శాశ్వతమైన అభివృద్ధి పనులు జరు గుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మం త్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. శనివారం అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం గ్రామంలో రూ. 2 కోట్లతో నిర్మించే సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లా డుతూ రాష్ట్రంలో అభివృద్ధికి చిరునామాగా జగ నన్న ప్రభుత్వం నిలిచిందన్నారు. ఈ కార్యక్ర మంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ శింగంశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు గుండుమోగుల శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆబీబుద్దీన్, వినుకొండ వీరన్నకాపు, షేక్ పకీర్‌సాహెబ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే శనివారం అత్తిలి గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణా నికి ఆయన భూమి పూజ చేశారు.

ఘనంగా నాగేశ్వరస్వామి ఆలయం ప్రారంభం



దువ్వలో నాగేశ్వరస్వామి ఆలయం వద్ద శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు టౌన్: మండలంలోని దువ్వ గ్రామంలో పర్వత వర్ధిని శ్రీ నాగేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శని వారం భక్తి శ్రద్దలతో ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభ మైన ఈకార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫ రాలు, వినియోగదారులు వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా ఆలయ అభివృద్ధికి మంత్రి కారు మూరి రూ. 2 లక్షల విరాళం చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డా వెం కట సూర్యనారాయణ, నాయకులు దరందు వెంకట కృష్ణంరాజు, గోపాల కృష్ణ, తదిత రులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లు పంపిణీ చేస్తున్న డైమండ్స్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీటీసీ): దేశ భవిష్యత్ విద్యార్థుల ప్రగతిపై ఆధారపడి ఉందని లయ న్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు, జోన్ చైర్‌పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజులు అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యం లో శనివారం క్లబ్ అధ్యక్షుడు కొప్పిశెట్టి రమ ణయ్య సహకారంతో స్థానిక సుబ్బారాయుడి పేటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి చదువుతున్న నూటియాభై మం ది విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు సేందుకు ప్యాడ్స్, పరీక్షల కిట్‌లు అందజేశారు. విద్యార్థు లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్నాల రామకృష్ణ, డాక్టర్ కమల, కుందుం వెంకటేశ్వరరావు, ఎం.వెంకటరత్నం, ఎం.జి తేంద్ర, ముద్దం అప్పారావు, స్కూల్ ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదరించాలి

తాడేపల్లిగూడెం (టీటీసీ): దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త సుబ్రహ్మణ్యం, సహాయ సమన్వయకర్త శ్రీనివాస్ తెలిపారు. శనివారం తాడేపల్లిగూడెంలోని భవిత కేంద్రం ఆధ్వర్యం లో పాఠశాలకు రాలేని, ఇంటి వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్న భవిత విద్యార్థుల శిక్ష ణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వ రయ్య, ఎం.చంద్రకుమారి, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ఆశయాలను నెరవేర్చాలి

తణుకు అర్బన్: పొట్టి శ్రీరాములు త్యాగనిరత నిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య పిలుపునిచ్చారు. శనివారం తణుకు రాష్ట్రపతి రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం కోసం ఆయన ప్రాణత్యాగం చేశార న్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ వంటి ఆయన ఆశయాల్ని కొనసాగించాలన్నారు. వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుందరరామరాజు, తణుకు పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు పిల్లి సూరిబాబు, సప్పా బలరామ కృష్ణ, జల్లూరి జగదీష్, కుడుపూడి చంద్రరావు, సామంతుల అప్పారావు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్



తణుకులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారితో మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేద వర్గా లకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడమే కాకుండా ఆరోగ్యశ్రీకి వర్తించని, అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలు పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అండగా నిలిచారని రాష్ట్ర పౌరసరఫ రాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మం త్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద శని వారం ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కూడా చరిత్రలో నిలిచే అంశమేనని ఈ 58 నెలల్లో కోట్లాది రూపా యిలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల రూపంలో అం దచేశామని స్పష్టం చేశారు. తాజాగా ఒకేసారి 75 మందికి రూ. 43.76 లక్షలు అందచేయడం సం తోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దాట్ల సుం దరరామరాజు, ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున, దువ్వ సర్పంచ్ అడ్డా బాబు, గంజి సతీష్, కోన సతీష్, రేలంగి రాంబాబు, జిలానీ, అనపర్తి జయరాజు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

తణుకు టౌన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధిం చిన ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీడీవో డీ. శ్రీలలిత కోరారు. శనివారం తణుకు మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎంపీడీ వో మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బోర్డులను ఆయా పార్టీల నాయ కులే స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. అదే విధంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని స్థానిక సచివాలయాల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు.

అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలి



తాడేపల్లిగూడెం రూరల్: రోడ్డు పనులను పరిశీలిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ



పెంటపాడు:ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం రూరల్: అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని ఉప ముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నందమూరు గ్రామం లో ఆయన పర్యటించారు. తొలుత గ్రామంలోని వేంకటేశ్వరస్వామి వారిని ఆయన దర్శించుకు న్నారు. ఈ సందర్భగా ఆయన మీడియాతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఇడుపులపాయ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి తన పేరును ఖరారు చేసినట్లు తెలిపారు. ఆ గౌరవాన్ని నిలుపుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. మనమంతా గర్వంగా తలె త్తుకుని తిరగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి గారి నాయకత్వం రాష్ట్రానికి అవసరమని తెలిపారు. గత ఐదేళ్ల జగనన్న పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారనేది గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా స్పష్టమైంద న్నారు. అనంతరం గ్రామంలో నిర్మించిన అభివృ ద్ధి పనులను ఆయన పరిశీలించారు. అలాగే, ఆరుళ్ళలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్, జగన్నా థపురంలో సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎమ్పీటీసీ నార్ని రవికాంత నాగే శ్వరరావు (నాగులు), సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక, సీజీఎఫ్ కమిటి సభ్యుడు కర్రి భాస్క రరావు, సొసైటీ చైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకు మార్, చిక్కాల సత్యనారాయణ, కళింగ కార్పొరే షన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతరావు కృష్ణారావు, దృశ్య శ్రవణ అకాడమీ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వర రావు, గుమ్మళ్ల తాతారావు, వైఎస్సార్‌సీపీ నాయ కులు గుండుబోగుల నాగు, జద్దు హరిబాబు, కోనేటి దానయ్య, మాకరాజు సతీష్, తాడేపల్లి గూడెం, పెంటపాడు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొట్టు సత్యనారాయణ అభ్యర్థిత్వంపై హర్షం

పెంటపాడు: తాడేపల్లిగూడెం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొట్టు సత్యనారాయణను ప్రకటించడంతో శనివారం మండలంలో పలుచో ట్ల సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వైఎస్సార్ సీపీ శ్రేణు లంతా ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా కొట్టు సత్య నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపిం చుకుంటామని తెలిపారు. బాణసంచాలు కాలు స్తూ, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత కొట్టు విశాల్, పార్టీ నాయకులు కర్రి భాస్కరరావు, గుండుబోగుల నాగు, జెడ్పీటీసీ ముత్యాల అంజనేయులు, రూరల్, పెంటపాడు గ్రామాల పార్టీ అధ్యక్షుడు జద్దు హరిబాబు, కైగాల శ్రీనివాస్, చెన్నా జనార్ధనరావు, కట్టుబో యిన కృష్ణప్రసాద్, సంపతరావు కృష్ణారావు, ములగాల బాబ్జి, సొసైటీల అధ్యక్షుడు గుండు మోగుల సాంబయ్య, కుంచే సుబ్రహ్మణ్యం,కైగాల గణపతి, చోడగిరి చినబాబు, మానికొండ వెం కటేశ్వరరావు, పలు గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.